విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 15 డిసెంబర్ 2023 8పేజీలు

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

సత్వరం పంట నష్ట పరిహారం చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం,రైతు సంఘం నేతలు డిమాండ్

విశాలాంధ్ర –చిత్తూరు: రాష్ట్రంలో ఒకవైపు కరవు, మరోవైపు తుఫాను తాకిడితో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్రవైపల్యం చెందిందని సిపిఐ, సిపిఎం,ఏ పీ రైతు సంఘం నేతలు ధ్వజమెత్తారు.సిపిఐ తో పాటు రాజకీయ పార్టీలు తుఫాను బాధితులను ఆదుకోవాలంటూ గురువారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు, ఏ.పీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.జనార్ధన్ సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరువు, తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధిత రైతాంగాన్ని, ప్రజల ను ఆదుకోవడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందుతోందని విమర్శించారు. 500 మండలాల్లో కరువు ఉంటే 103 లోపు ప్రకటించడం దారుణమన్నారు. తుఫాను వల్ల 13 జిల్లాలో వరి, ఉద్యానవన పంటలు దెబ్బతిని కోట్లాది రూపాయలు రైతాంగం నష్టపోతే ప్రభుత్వం చిత్తశుద్ధితో తగు చర్యలు చేపట్టక పోవడం

2లో

వరద బాధితులను

తక్షణం ఆదుకోవాలి

- ఎన్నికల ముందు పాదయాత్ర..
- అనంతరం హెలికాప్టర్ యాత్ర
- కేంద్రాన్ని జగన్ ప్రశ్నించడం లేదు
- బాధితులను ఆదుకోకుంటే బందుకు పిలుపునిస్తాం

- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ

మిచౌన్ తుఫాన్ కారణంతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణ ఆదుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గురువారం ఉదయం తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది అన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. . పిల్లను కోల్పోయిన నిరుపేదలకు వెంటనే ఇల్లు నిర్మించి వాలన్నారు.

2లో



సర్ చార్జీల పేరుతో

కరెంట్ బిల్లుల మోత

- పెరుగుతున్న విద్యుత్ చార్జీలతో గగ్గోలు పెడుతున్న సామాన్యులు
- వేలల్లో బిల్లులతో వినియోగదారుడికి చుక్కలు
- ఒక్క యూనిట్ వాడని వారికీ వందల్లో బిల్లులు

విశాలాంధ్ర- డక్కలి: చార్జీల పేరుతో ప్రభుత్వం కరెంట్ బిల్లులను మోతెక్కిస్తున్నాయి. వేలల్లో వస్తున్న బిల్లులను చూసి పేద, మధ్య తరగతి వినియోగ దారులు గగ్గోలు పెడుతున్నారు. అసలు ఆ చార్జీలు ఏంటో.. ఎందుకు వేస్తున్నారో.. తెలియని అయోమయంలో ప్రజలు కొట్టుమిట్టా డుతున్నారు. నెలంతా ఒక్క యూనిట్ విద్యుత్ వాడని వారికి కూడా చార్జీల రూపేణా వందల్లో బిల్లులు వస్తుండడంతో లబోదిబో మంటు న్నారు. వివిధ రకాల చార్జీలతో తమకొచ్చిన కరెంట్ బిల్లులు పట్టుకుని విద్యుత్‌శాఖాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కొంతమంది తమ బిల్లుల ను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి ప్రభుత్వ నిర్వాకాన్ని ఎండగడుతున్నారు. ఫిక్స్‌డ్, కస్టమర్, ట్రూఅప్ చార్జీలకు తోడు గతంలో ఎన్నడూ చూడని ఎఫ్‌పీపీసీఏ, ఎఫ్‌పీపీసీఏ-2, షార్ట్‌ఫాల్ చార్జీలంటూ వినియోగదారుడి దిమ్మతిరిగే స్థాయిలో బిల్లులు అంటగడుతున్నారు. ఏ ఇద్దరి మధ్య

2లో

అంగన్ వాడీ సమ్మెపై

ఉక్కుపాదం

- నేటి నుంచి సచివాలయ ఉద్యోగులచే కేంద్రాల నిర్వహణ

అంగన్ వాడీ కార్యకర్తల సమ్మెపై జగన్ సర్కారు ఉక్కుపాదం మోపడానికి సిద్ధమైంది. అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్య తను శుక్రవారం నుంచి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, ఆ శాఖ కమిషనరు జానకి కలసి గురువారం ఎంపీడీవోలు, సీడీపీవోలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి... సచివాలయ సిబ్బందిచే అంగన్ వాడీ కేంద్రాలు ఎలా నిర్వహించాలో మౌఖికంగా మార్గదర్శకాలు ఇచ్చారు.

2లో

విద్యుత్తును ఆదా చేద్దాం

విద్యుత్ పొదుపుపై విస్తృత అవగాహన

స్టార్ రేటెడ్ గృహోపకరణాల వినియోగానికి ప్రాధాన్యం

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో ఎపిఎస్పిడిసిఎల్ సిఎండీ కె. సంతోష రావు

వివరాలు 2లో

ఫేక్ మొబైల్ యాప్‌లను ఇన్స్టాల్ చేయకండి

ప్రామాణికమైన రిమోట్ స్క్రీన్ షేరింగ్ యాప్ లను మాత్రమే ఉపయోగించాలి

సైబర్ నేరాల బారిన పడకండి మీ తోటి వారిని పడనీయకండి: ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : క్రిప్టో కరెన్సీ స్కామ్స్ చేసే సైబర్ నేరగాళ్లు సృష్టించిన ఫేక్ మొబైల్ యాప్ లను డౌన్లోడ్ చేస్తే సదరు మొబైల్ మన ప్రమేయం లేకుండా వాళ్ళ ఆధీనంలోకి వెళ్ళిపోతుంది. ఈ విధంగా తన మొబైల్ లోని మొత్తం సమాచారాన్ని (ఫోటోలు, వీడియోలు, కాంటాక్ట్ లు, బ్యాంకు సంబంధిత వివరాలు) నేరగాళ్లు సేకరించి తనను, తన తోటి వారిని వేధింపులకు గురిచేసి డబ్బులను దోచుకుంటారన్నారు.మొదటగా నకిలీ వెబ్ సైట్ ల లింకులు మీ ఇమెయిల్, వాట్సాప్ కి సైబర్ నేరగాళ్లు పంపుతారు. వాటిని ఓపెన్ చేస్తే ఆన్లైన్ పేమెంట్ చేయాలి అంటూ మరికొన్ని లింకులను పంపుతూనే ఉంటారు. సైబర్ నేరగాళ్లు పంపే నకిలీ వెబ్ సైట్ లింకులు చూడటానికి సమాజంలో ప్రముఖ కంపెనీల లోగోలు, పేర్లు మాదిరిగానే ఉంటాయి. కానీ ఒక అక్షరం తప్పు గా లేదా స్పెల్లింగ్ లో అక్షరాల క్రమం తారుమారుగా ఉంటుంది. కావున ప్రజలు ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనించుకొని వెంటనే అప్రమత్తమై సైబర్ నేరగాళ్లకు ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకుండా జాగ్రత్త పడాలని ఎస్పీ అన్నారు. క్రెడిట్ కార్డు ఆఫర్లతో జాగ్రత్త:-సాధారణంగా చాలామంది ప్రజలకు తమ క్రెడిట్ కార్డు బ్లాక్ అయింది అని లేదా క్రెడిట్ కార్డు లిమిట్ డబుల్

చేస్తాం అని కాల్స్ వస్తూ ఉంటాయి. అలాంటి కాల్స్ ను నమ్మి స్పందించకూడదు..అది సైబర్ నేరగాళ్లు వేసే ఎత్తుగడ అని ప్రజలు అప్రమత్తం కావాలి. పొరపాటున కూడా ఇటువంటి అనుమానాస్పద కాల్స్, ఈ-మెయిల్స్, మెసేజ్లను నమ్మి ప్రజలు తమ క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలు మరియు ఓటీపి లను సైబర్ నేరగాళ్లకు తెలియజేస్తే వెంటనే మీ బ్యాంక్ అకౌంట్ లోని

2లో

తక్షణం ఆదుకోవాలి

విశాలాంధ్ర – తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ నష్టాన్ని ఇంతవరకు అంచనా వేయకపోవడం సూచినియం అన్నారు. 50 ఇండ్లకు ఒక వాలంటీర్ ని నియమించిన జగన్ ఆ 50 ఇళ్లలో ఎంతమంది నష్టపోయారు ఏమి నష్టపోయారు అంచనా వేయడం కష్టతరమా అని ప్రశ్నించారు. స్పష్టమైన అంచనాలు లేకపోవడంతో కేంద్రాన్ని సైతం డిమాండ్ చేసే స్థితిలో జగన్మోహన్ రెడ్డి లేరని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊరూరా పాదయాత్రలో చేసిన జగన్మోహన్ రెడ్డి అధికారం వచ్చాక తుఫాన్ నష్టాల అంచనాకు హెలికాప్టర్ లో చక్కర్లు కొడుతుండడం సిగ్గుచేటు అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రెడ్ కార్పెట్ నుండి పరిశీలించడం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు తుఫాను ప్రభావంతో రైతులు నష్టపోగా మరోవైపు కరువుతో అల్లాడుతూ నష్టపోతున్నారని పేర్కొన్నారు. రెండు విధాల నష్టపోయిన రైతాంగాన్ని ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల స్పందించకుంటే రాష్ట్ర బంద్ కి వెనకాడ బోమని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అకాల వర్షాలతో వరి, వేరుశనగ, అరటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పంట వేసిన ప్రారంభ దశలోనే కొన్ని నీటమునగాయని, చేతికి అందే సమయంలో మరికొన్ని పంటలు నేలపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 30 వేల నష్టపరిహారం తో పాటు రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు, మందులు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే పరామర్శకు వచ్చిన ముఖ్యమంత్రికి వైసిపి నాయకులు బొకేలు,శా రేణిగుంట విమానాశ్రయం వద్ద క్యూ కట్టడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, గురవయ్య, నదియా, నగర కార్యదర్శి విశ్వనాథ్, ప్రజా సంఘాల నాయకులు రవి, రాజా, శివ, పద్మనాభరెడ్డి,రామకృష్ణ,ధర్మయ్య, శివ కుమార్, మని, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) దుర్మార్గ మని పేర్కొన్నారు. కేంద్ర బృందాలను సత్వరం తీసుకొచ్చి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సి ఉండగా ఈ కార్యక్రమం కూడా తూతూ మంత్రంగా నిర్వహిస్తూ రైతన్న నోట్లో మట్టి కొట్టుతున్నారని తెలిపారు .ముఖ్యమంత్రి తడిసిన ధాన్యం కూడా కొనమంటే మిల్లర్లు ముందుకు రావట్లేదని అంటే ప్రభుత్వానికి ఎవరిపైనా పట్టులేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజానీకం ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలు పరిష్కరించకపోగా వాటిని పక్క దారి పట్టిస్తూ ఆటాడుకుందాం ,వై నీడ్స్ జగన్ వంటి వృధా కార్యక్రమాలు అవసరమానని ప్రశ్నించారు. ఈసందర్భంగా నేతలు ప్రభుత్వం కరువు, తుఫాను బాధితులను ఆదుకోవాలంటూ కలెక్టర్ వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈకార్యక్ర మంలో సిపిఐ నాయకులు మణి,విజయ గౌరి,దాసరి చంద్ర, జమిలబీ, కుమారి,కోమల, బాలాజీ, రఘు , అనిత,టిడిపి ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొత్త పల్లి శంకర్, భువనేశ్వరి ,చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుపాదం

విశాలాంధ్ర-తొట్టంబేడు: అంగన్ వాడీ కార్యకర్తలు పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని... పదవీ విరమణ అనంతరం రూ.5 లక్షలు గ్రాట్యుటీ ఇవ్వాలని... మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని... పదవీ విరమణ సదుపాయాలు అమలు చేయాలని... అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు కార్యచరణ చేపట్టాలనే తదితర డిమాండ్లతో మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. తిరుపతి జిల్లాలో కూడా ఈ సమ్మె ఉధృతంగా జరుగుతోంది. జిల్లాలో మొత్తం 2,492 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 2,131 ప్రధాన కేంద్రాలు కాగా... మిగిలిన 361 మినీ కేంద్రాలు. ఇక శ్రీకాళహస్తి ప్రాజెక్టు విషయానికి వస్తే శ్రీకాళహస్తి మండలంలో 76 ప్రధాన కేంద్రాలు, 15 మినీ కేంద్రాలు... శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో 36 ప్రధాన, 6 మినీ కేంద్రాలు... తొట్టంబేడు మండలంలో 61 ప్రధాన, 19 మినీ అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 166మంది అంగన్ వాడీ కార్యకర్తలు. 160 మంది సహాయకులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాలు అన్నింటికీ తాళాలు వేసి అంగన్ వాడీ కార్యకర్తలు సమ్మెలో పాల్గొంటున్నారు. మూడు రోజులుగా వీరు తమ పరిధిలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తున్నారు. అంగన్ వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్ టీయూ, తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె అంగన్ వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా... ఉక్కుపాదం మోపడానికి సిద్ధమైంది. సమ్మెతో మూత పడిన అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యతను ముఖ్యమంత్రి జగన్ మానస పుత్రికలుగా చెప్పుకునే సచివాలయ ఉద్యోగులకు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సచివాలయంలో పని చేసే డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో పాటు ఎవరు అందుబాటులో ఉంటే ఆ ఉద్యోగులతో అంగన్ వాడీ కేంద్రం నిర్వహించాలని ఆదేశించింది. అంగన్ వాడీ కార్యకర్తలు తమ కేంద్ర తాళాలు ఇవ్వక పోతే... ఐదు మంది గ్రామస్థుల సమక్షంలో తాళాలు పగులగొట్టి కేంద్రాలు తెరవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ తరువాత పంచనామా చేసి అందులోని సరుకులు, వస్తువులు స్వాధీనం చేసుకోవాలని సూచించింది. పౌష్టికాహార పంపిణీ బాధ్యతను మధ్యాహ్న భోజనం వండే వారు లేదా మహిళా సంఘాలతో చేయించాలని నిర్ణయించింది. ప్రభుత్వం ఇలా చేయడం చాలా దుర్మార్గమని అంగన్ వాడీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించమంటే సమ్మెపై ఉక్కుపాదం మోపడం ఎంతవరకు సమంజమని వారు ప్రశ్నిస్తున్నారు. జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో సమ్మె హక్కును కాలరాయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడినా సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్ వాడీ కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు. ఏం జరుగుతుందో వేచి చూడాలి.

కరెంట్ బిల్లుల మోత

(మొదటి పేజీ తరువాయి) సంభాషణ విన్నా ఈ నెలలో మోతమో గిస్తున్న కరెంట్ బిల్లుల గురించే అంటే అతిశయోక్తి కాదు.అదనపు చార్జీలు :-2014 నుంచి 2019 వరకు వినియోగదారుడు వాడుకున్న మొత్తం యూనిట్లను లెక్కించి ట్రూఅప్ చార్జీ పేరుతో ఒక్కో యూనిట్‌కు 7 పైసల చొప్పున భారం వేశారు. ఆ మొత్తం భారాన్ని 18 వాయిదా లుగా విభజించి ప్రతినెల చెల్లించేలా బిల్లులో పొందుపరుస్తున్నట్టు విద్యుత్‌శాఖాధికారులు తెలిపారు. ఈ ట్రూఅప్ చార్జీ అనేది గతేడాది ఫిబ్రవరి నుంచి అమల్లోకి వచ్చినట్టు చెప్తున్నారు.అదనపు చార్జీ బాదుతున్నారు

ఫేక్ మొబైల్ యాప్‌లను ఇన్స్టాల్ చేయకండి

(మొదటి పేజీ తరువాయి) నగదు మాయం అవుతుందని తెలిపారు.రిమోట్ యాక్సెస్ ఫ్రాడ్:-రిమోట్ స్క్రీన్ షేరింగ్ ఆప్స్ పట్ల జాగ్రత్త వహించాలి. సైబర్ నేరగాళ్లు ఇలాంటి యాప్ లను కూడా ఉపయోగించి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించే అవకాశం ఎక్కువగా ఉన్నది. కావున ప్రభుత్వం వారు నిర్దేశించిన రిమోట్ స్క్రీన్ షేరింగ్ యాప్ లను మాత్రమే ఉపయోగించి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. చిన్నపిల్లలకు స్మార్ట్ ఫోన్ లను ఇవ్వకండి, వారికి దూరంగా ఉంచండి. అనవసరంగా మొబైల్ నందు యాప్ లను ఇన్స్టాల్ చేయకండి.సైబర్ క్రైమ్ బారిన పడిన ప్రజలు ఎవరైనా మానసికంగా మదన పడకుండా నిర్భయంగా తిరుపతి సైబర్ క్రైమ్ పోలీసు వారికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చును లేదా 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చును లేదా సందు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ప్రజలకు సూచించారు.

విద్యుత్తును ఆదా చేద్దాం

విశాలాంధ్ర – తిరుపతి : భావి తరాల కోసం విద్యుత్తును ఆదా చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఈనెల 14 నుంచి 20వతేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఇంధన పొదుపు ర్యాలీని గురువారం ఉదయం సిఎండి సంతోష రావు ప్రారంభించారు. ఎపిఎస్పిడిసిఎల్ తిరుపతి సర్కిల్ కార్యాలయం నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు కొనసాగిన ర్యాలీని ఉద్దేశించి సిఎండి సంతోష రావు మాట్లాడుతూ అత్యంత విలువైన విద్యుత్తును వృధా కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. విద్యుత్తును ఆదా చేయడం ద్వారా విద్యుత్తు బిల్లు మొత్తం కూడా తగ్గుతుందనే అంశాన్ని వినియోగదారులు గ్రహించాలన్నారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఇడి బల్బులను వినియోగించడం ద్వారా సుమారు 60 శాతం విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు. అంతేకాకుండా 3 లేదా అంతకంటే ఎక్కువ స్టార్ రేటెడ్ గృహోపకరణాలను వినియోగించడం ద్వారా సుమారు 30 శాతం విద్యుత్తును ఆదా చేయవచ్చని వివరించారు. గీజర్ల స్థానంలో సోలార్ వాటర్ హీటర్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్తును ఆదా చేయవచ్చని సూచించారు. స్వచ్ఛమైన గాలి, వెలుతురుకు ప్రాధాన్యతనివ్వాలని, అవసరం లేని సందర్భాల్లో ఎసిని ఆఫ్ చేయడం ద్వారా విద్యుత్తును ఆదా చేయడంతోపాటు బిల్లును కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు అవకాశం వుంటుందని తెలియజేశారు. విద్యుత్ పొదుపు అంశంపై వినియోగదారుల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గృహాల్లో విద్యుత్తును ఆదా చేసే అంశాలపై పాఠశాలల విద్యార్థులకు కూడా తరచూ అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ సంబర్లు: 1912 లేదా 1800 425 155333 కాల్ చేయవచ్చని, అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ పి. అయూబ్ ఖాన్, జనరల్ మేనేజర్ రామచంద్ర రావు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం. కృష్ణా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాసుదేవ రెడ్డి, వాసు రెడ్డి, అమర్ బాబు, సోమశేఖర్, సురేష్, దామోదర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం పాదయాత్రలో

ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే

---- పులివర్తి సుధారెడ్డి ----

దీక్షలో పాల్గొంటే విధులు నుంచి బహిష్కరిస్తామనడం అన్యాయం.

విశాలాంధ్ర – చంద్రగిరి : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల నిరవధిక దీక్షలో భాగంగా రెండో రోజు సమ్మె కొనసాగుతోంది. చంద్రగిరిలో దీక్ష చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ కు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి సంఘీభావం తెలిపారు. మండల నాయకులతో కలిసి దీక్షా శిబిరం వద్దకు చేరుకుని ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మరచి, వారిని ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. తెలంగాణ కంటే జీతాలు ఎక్కువ ఇస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం ఇప్పుడెందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీ వర్కర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. నిరవధిక దీక్షలో పాల్గొన్న అంగన్వాడీ సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తామన్న బెదిరింపులు ఆపాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు అంగన్వాడీ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సి.సి.రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్. కే. రోజా పుత్తూరు రూరల్ మండలం కృష్ణ సముద్రం గ్రామం నందు తుడ నిధుల ద్వారా మంజుర చేసిన అక్షరాల రూ.49 లక్షల రూపాయలతో నిర్మించినున సిమెంట్ రోడ్డు మరియు కల్వర్టు పనులకు భూమి పూజ చేశారు.గ్రామస్తులు మంత్రి గజమాలతో ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు ఈ సందర్భంగా కృష్ణ సముద్రం గ్రామ ప్రజలు ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కూడా చేయనటువంటి పనిని మా గ్రామానికి చేసిన మంత్రి రోజమ్మ వెంటే తామెప్పుడూ ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా పుత్తూరు రూరల్ మండలం ఎంపీపీ వైస్ ఎంపీపీలు సర్పంచులు పార్టీ కన్వీనర్ జి సి ఎస్ కన్వీనర్ తూడ అధికారులు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చాందిని భౌతిక కాయాన్ని నివాళులర్పించిన మంత్రి రోజా సోదరులు వైరాం ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణం పరమేశ మంగళ వద్దగల జీవిఆర్ కనెక్షన్ హాల్ నందు బుధవారం పెళ్లి మండపం వద్ద ఏర్పాటు చేసిన స్వాగతం తెలిపే సిలిండర్ పేలి పుత్తూరు మండలంలో కృష్ణాసముద్రం హరిజనవాడ గ్రామానికి చెందిన కాంచన గుణశేఖర్ దంపతుల కుమార్తె చాందిని 11 సంవత్సరాల చిన్నారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమా లవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పుత్తూరు రూరల్ మండలం వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు

వీల్ చైర్లు, ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం బసవయ్య పాలెంలో ఉన్న భవిత కేంద్రంలో దివ్యాంగులైన పిల్లలకు గురువారం వీల్ చైర్లు, ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారిణి భారతి మాట్లాడుతూ... దివ్యాంగులైన పిల్లల పట్ల అశ్రద్ధ చూపరాదన్నారు. ఎలాంటి విషయం అయినా వారు సులభంగా గ్రహించి నేర్చుకోగలరన్నారు. వైకల్యం దేనికి అడ్డు రాదన్నారు. క్రమేణా శిక్షణ ద్వారా లేదా వివిధ రకాల థెరపీల ద్వారా వారి వైకల్యాన్ని అధిగమించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక దివ్యాంగ పిల్లవానికి మెడికల్ సర్టిఫికెట్ విషయంలో కానీ... శస్త్రచికిత్సలు తదితర విషయాలలో ఏదైనా సమస్యలు ఉన్నచో భవిత కేంద్రంలో ఉన్నటువంటి సహిత ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి అజ్గర్ భాష తల్లిదండ్రులు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయులు నాగరాజు, చైతన్య, ఢిల్లీ కుమారి దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో మండల అభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అందిస్తున్న అభివృద్ధిలో భాగంగా మండలం ప్రగతి పదంలో నడు స్తున్న దని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మండలంలో గురువారం నూతనంగా నిర్మించిన పలు భవనాల ప్రారంభోత్సవం కార్యక్ర మం మం డల పార్టీ అధ్యక్షుడు ఆరని విద్యానాథ్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభిం చారు. పల్లమాల గ్రామంలో వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, కుక్కంబాకం సచివా లయం పరిధిలో రైతు భరోసా కేంద్రం, కల్లివెట్టు సచివాలయం పరిధిలో వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం భవనాలు ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు, ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్ వర్గంలో ప్రతి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం పక్క భవన నిర్మాణాలలో విధులు నిర్వహించే విధంగా వేలకోట్ల రూపాయలు వెచ్చించి మండల పరిపాలన విధానం ప్రగతి పథంలో నడిపిస్తున్నదని కొనియాడారు, ప్రజాపాలనదే యంగా పరిపాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రిని రెండవసారి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయా లన్నారు, ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, సర్పంచ్ వెంకట రమణమ్మ, జొన్నలు గోపాల్ రెడ్డి, ఎంపీడీవో సాయి లహరి, తహసిల్దార్ భార్గవి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ వెంకటసుబ్బయ్య, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి, నెల్లూరు సుందర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మునిసుబ్రహ్మణ్యం, సూపర్ డెంట్ త్రివిక్రమరావు, వ్యవసాయ శాఖ అధికారి భారతి, అధికారులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

స్టేట్ యూత్ సెక్రెటరీ ముప్పాల

విశాలాంధ్ర - తిరుపతి: స్టేట్ యూత్ సెక్రెటరీగా వెంకటగిరి నియోజవర్గం తిరుపతి డిస్టిక్ ముప్పాళ్ళ సుబ్రహ్మ ణ్యం చంద్రగిరి శాసనసభ్యులు మరి యు. రాష్ట్ర కోఆర్డినేటర.. డాక్టర్ చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి సహకారం తోసీఎం. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ యూత్ అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నియమించడం జరిగింది.

ముత్యాలమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూ రు నియోజ కవర్గం , చిల్లకూరు మండలం తూర్పుకనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీలను గురు వారం చేర్మన్ సిద్దారెడ్డీ ఇంద్రసేనారెడ్డి మరియు దర్మకర్తలమండలి సమక్షంలో లెక్కింపు జరపగా 9 లక్షల ఒక వేయి 724 రూపాయలు లబించిందని ఆలయ కార్యనిర్వహాణాదికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. గత 85 రోజులకు గాను ఈ మొత్తం లబించిందని ఆలయ ఇన్సెపెక్టర్ బాబు ప్రకటిం చారు. సభ్యులు దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, ఎల్లసిరి పుష్పలత ,ఆలయ అర్చ కులు గూడలి శివప్రసాదశర్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆశయాలకు తూట్లు

విశాలాంధ్ర - గూడూరు : సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు సచివాలయ సిబ్బంది తూట్లు పొడుస్తున్నారని, పేదలందరికీ పరిహారం అందాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. గూడూరు మండలంలోని విందూరు గ్రామ సచివాలయంవద్ద స్దానికులు గురువారం ధర్నా చేపట్టారు. సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. అనంతరం స్దానికులు మాట్లాడుతూ బారీ వర్షాల కారణంగా నీట మునిగిన ఇళ్ళకు నష్టపరిహారంగా 25 కిలోల బియ్యం, 2,500 రూపాయల నగదు ఇవ్వాలని సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పారన్నారు. అయితే సచివాలయ సిబ్బంది సరైన పద్దతిలో పంపిణీ చేయడంలేదని, కొంద రికీ మాత్రమే ఇస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు సిబ్బంది తూట్లు పొడుస్తున్నారని, ఆర్డీఓ స్పందించి విచారించి పేదలకు బియ్యం, నగదు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సచివాలయ సిబ్బంది బాధితులందరికీ అందరికీ పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

భోగేశ్వరి ఆలయానికి భూమిపూజ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో భోగేశ్వరి ఆలయ నిర్మాణా నికి గురువారం ముక్కంటి ఆలయ ధర్మకర్తల మం డలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు భూమిపూజ చేశారు. భూమి పూజ కార్యక్రమానికి వెళ్లిన అంజూరు శ్రీనివాసులుకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దామోదర్ రెడ్డి, చెంగారెడ్డి, మధు రెడ్డి, సురేష్, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్మికులకు మస్తాన్ యాదవ్ మద్దతు

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి టౌన్,రాపూర్ రోడ్డు నందు ఏపీ అంగ న్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్స్ వారు నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న సేవలను డాక్టర్ మస్తాన్ యాదవ్ ధన్యవాదాలుతెలియజేశారు.మీరందరూ అమ్మలాంటివారు మీకు ఈ సీఎం జగన్ రెడ్డి ఇలా చేయటం అన్యాయమని అన్నారు.డాక్టర్ మస్తాన్ యాదవ్ డాక్టర్ కావడంతో త్వరలో మీ అందరికీ ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఉచిత మందులు కూడా ఇస్తానని తెలి పారు.మీ అందరికీ వెంకటగిరిలో ఎప్పుడు అందుబాటులో ఉంటాను...మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేరుగా నా కార్యాలయం దగ్గరికి రండి ఆ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కడే మమ్మల్ని ఆదుకున్నారు. మమ్మల్ని ఇంకా ఎవరు పట్టించుకోలేదు.గతంలో చంద్రబాబు నాయుడు మాకు రెండుసార్లు వేతనాలు పెంచి మాకు కావాల్సిన సౌకర్యాలు అన్ని అందించారు.

కర్లపూడి గ్రామాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర -కోట: కోట మండలం కర్లపూడి పంచాయతీ మీచౌంగ్ తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయామని తమగ్రామాన్ని ఆదుకోవాలని వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చెంచు రాఘవరెడ్డి గురువారం కేంద్ర బృందానికి స్థానిక శాసనసభ్యులు వరప్రసాద్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్లపూడి గ్రామానికి సమీప దూరంలో చల్లకాలువ నది ప్రవహించుచున్నది గతంలో కురిసిన భారీ వర్షాలకు, మిచౌంగ్ తుఫాను కారణంగా చల్లకాలువ నదికి ఎడమ వైపున ఉన్న పొర్లుకట్ట సుమారు 160 మీటర్లు ఒక దగ్గర వేరొకచోట చిన్న చిన్న గండ్లతో కట్ట పూర్తిగా తెగిపోవటంతో చల్లకాలువలో ప్రవహించు వరద నీరు కర్ల పూడి గ్రామ ఎస్టీ,ఎస్సి,బీసీ కాలనీలోని ఇళ్లలోకి చేరడంతోపాటు కిలోమీటర్ వరకు పంట పొలాల్లో ఇసుక మేటలు పెద్ద ఎత్తున వేయడం జరిగింది ,అంతేకాకుండా కర్లపూడి గ్రామాన్ని వరద నీరు పూర్తిగా చుట్టుముట్టడం జరిగింది,కర్లపూడి హరిజనవాడకు,బీసీ కాలనీకి మధ్యలో ఉన్న చిన్న కల్వర్టుపై మూడు మీటర్ల ఎత్తులో నీరు ఉధృతంగా ప్రవహించింది దీంతో కర్లపూడి గ్రామ దళితులు గిరిజనులు బయట ప్రాంతాలకు వెళ్లలేక బిక్కుబిక్కు మంటూ జీవనం సాగించారు,రెవెన్యూ యంత్రాంగం వారు కర్లపూడి గ్రామ సర్పంచ్ సన్నారెడ్డి రాజ్యలక్ష్మి దళిత,గిరిజన కుటుంబాలకు భోజన వసతి, మంచినీరు అందజేయడం జరిగిందన్నారు.అధికారులు ఇప్పటికైనాకర్లపూడి బ్రిడ్జి దగ్గర నుండి మాగ్రామ పొర్లుకట్టను సుమారు 600 మీటర్లు పటిష్టం చేయాలని,అలాగే హరిజనవాడకు వెళ్లే మార్గంలో ఒక చిన్న కల్వర్టును ఏర్పాటు చేయమని ఈసందర్భంగా స్థానిక శాసనసభ్యులను ,కేంద్ర బృం దాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రహదారి నియమాలను పాటిద్దాం

-ఎంవీఐ దామోదరనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటించాలని శ్రీకాళహస్తి మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదరనాయుడు సూచించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని రాయలసీమ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర నాయుడు మాట్లాడుతూ... దేశంలో ప్రతి యేటా సుమారు ఐదు లక్షల రహ దారి ప్రమాదాలు జరు గుతూ... 1.50లక్షల మంది మరణిస్తున్నా రన్నారు. అదేవిధంగా 4.50లక్షల మంది క్షత గాత్రులవుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాలకు ముఖ్య కారణం అతి వేగంగా వాహనాలు నడపడం... వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడడం... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం... కారులో వెళ్లే వారు సీటు బెల్ట్ ధరించకపోవడం... మద్యం సేవించి వాహనం నడపడం... ద్విచక్ర వాహనంలో ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించడం లాంటివన్నారు. విద్యార్థులందరూ ఇప్పటి నుంచే రహదారి నియమ, నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. 18ఏళ్లు నిండకుండా మైనర్లు వాహనాలు నడపరాద న్నారు. అలా నడిపితే చోదకులతో పాటు తల్లిదండ్రులు కూడా శిక్షార్హులు అవుతారన్నారు. విద్యార్థులందరూ 18ఏళ్లు నిండిన తర్వాత తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. లైసెన్స్ తీసుకున్న తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని తెలిపారు. ఇక కళాశాల ప్రిన్సిపాల్ జయభారత్ రెడ్డి మాట్లాడుతూ... రహదారి భద్రత నియమ నిబంధనల గురించి విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలన్నారు. ఎలాంటి రహదారి ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా ప్రయాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - గూడూరు : ఏపీ నీడ్స్ జగన్, జగనే కావాలి, జగనే రావాలి అనే నినాదంతో విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేపట్టిన చలో తిరుమల పాదయాత్ర 37వ రోజున గూడూరు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఆయనకు ఘనస్వాగతం పలికారు. పాదయాత్రలో ఆయన వెంట నడిచి సంఘీభావం తెలిపారు. దీంతో గూడూరు పట్టణంలో స్థానిక వైసీపీ నాయకులు, అభిమానులు అడుగడుగునా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు మాట్లాడుతూ సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో తిరుమలకు పాదయాత్ర చేపట్టామన్నారు. ఈ నెల 21న సీఎం జగన్ జన్మదినం రోజున తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటామని చెప్పారు. సీఎం జగన్ ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రజలకు సేవ చేస్తున్నారని కొనియాడారు.తిరుమల పాదయాత్రకు సంఘీ భావం తెలిపిన ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగి, క్రాంతి, ప్రభాకర్, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేదురుమల్లి నివాసంలో మేకపాటి

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసనికి విచ్చేసిన ఆత్మకూరు మేకపాటి విక్రమ్ రెడ్డి మరియు వెంకటగిరి రాజా సర్వజ్ఞ కుమార యచేంద్ర ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిసారు.

తుపాన్ సాయం అందచేసిన తులసి రెడ్డి

విశాలాంధ్ర -బాలాయపల్లి: మండలం లోని మన్నూరు గ్రామం లో మిచౌంగ్ తుపాన్ బాధితులుకు గురువారం నిత్యా వసర వస్తువుల పంపిణి కార్యక్రమ ంలో వైసీపీ నాయకురాలు కాటూరు తులసి రెడ్డి పాల్గొన్నారు. మండల పరిధి లో మిచౌంగ్ తుఫాన్ వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అస్త వ్యస్థమై పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఇల్లు కోల్పోవడం వలన తీవ్రంగా నస్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యావసర వస్తువులను ఆమె పంపిణి చేశారు. తుపాన్ బాధితులు కు ఒక్కో కుటుంబానికి బియ్యం, ఒక కిలో కందిపప్పు వంతున తుఫాన్ బాధిత కుటు ంబాలకు, నగదు నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం లో తుపాన్ లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మన జగనన్న ప్రభుత్వం లో వారం రోజుల్లో సాయం అందిం చిన గొప్ప ముఖ్యమంత్రి మన జగన్మోహన్ రెడ్డి అన్నారు. నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి నాయకత్వం లో ప్రతి బాధితుడికి న్యాయం చేసారన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ ప్రమీల రాణి వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరంకుశ తీరుకు వ్యతిరేకంగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మోకాళ్లపై వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వీరికి సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ... అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం లో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. పదవీ విరమణ అనంతరం రూ.5 లక్షలు గ్రాట్యుటీ ఇవ్వాలని కోరారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మా ర్పు చేయాలన్నారు. పదవీ విరమణ సదుపాయాలు అమలు చేయాలని డిమాండ్చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. లేకుంటే నిరవధిక సమ్మె కొనసా గుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నేతలు గుడ్లూరు భారతి, రేవతి, పుష్ప, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్మికులకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర - తిరుపతి : అంగన్వాడి కార్మికులకు మద్దతు తెలిపిన ఏపీ మున్సి పల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికులకు న్యాయం చేయాలి అని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ మాట్లా డుతూ అంగన్వాడి కార్మికులను మరియు ఆయాలను పర్మినెంట్ చేయాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కలుగ చేయాలి పెన్షన్ విధానం అమలు చేయాలి చనిపో యిన కార్మికులకు మట్టి ఖర్చులు 20వేల రూపాయల డబ్బులు ఇవ్వాలి తదితర సమస్యల మీద మీరు మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కరించే అంతవరకు ఉద్యమ బాట తప్పుదని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక నాయకులు బాలాజీ, నరేష్ ,నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు

ఘనంగా చింతల సతీష్ చంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి పరస వెంకటరత్నం అల్లుడు చింతల సతీష్ చంద్ర జన్మదిన వేడుకలు గురువారం నాయుడుపేట పట్టణంలోని ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయనని గజ మాలలు, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

16న విరుపాక్షమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు

విశాలాంధ్ర -పులిచెర్ల -కల్లూరు: పులిచెర్ల మండలం దేవలంపేట పంచా యతీ దిగువ మూర్తి వారి పల్లెలో వెలసిన శ్రీ విరుపాక్షమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 16వ తేదీ శనివారం వార్షికోత్సవ ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు చీమలమర్రి గురుస్వామి, మల్లికార్జున తెలిపారు. ఈ ఉత్సవాలకు శ్రీ స్వరూపానంద స్వామి విచ్చేస్తారని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పాత్రకు కృతులు కాగలరని కోరారు.ఫోటో రైట్ అప్:-స్వరూపానంద స్వామికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు గురుస్వామి

ఎఫ్‌పీపీసీఏ2 చార్జీ కింద అదనపు వసూలు



విశాలాంధ్ర- దక్కిలి: ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వాడుకున్న వినియో గాన్ని లెక్కించి ఒక్కో యూనిట్‌పై 19 పైసలు చార్జీ విధించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి వినియోగించుకున్న యూనిట్లపై ఒక్కో యూనిట్‌కు 40పైసల చొప్పున ఎఫ్‌పీపీసీఏ2 చార్జీ కింద అదనపు వసూలు చేస్తున్నారు. వినియోగ దారుడు ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన లోడ్ వేయించుకుని 2కిలోవాట్ల లోడ్ వాడితే షార్ట్‌ఫాల్ కింద అదనపు చార్జీ బాదుతున్నారు. గడువు తేదీ దాటిన తర్వాత కట్టే బిల్లుల విషయంలోను ఈ షార్ట్‌ఫాల్ చార్జీ వర్తిస్తుందని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వంపై పడిన విద్యుత్ భారాన్ని తగ్గించుకోవడానికి ఇలా రకరకాల చార్జీల పేరుతో వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాలతో సతమత మవుతున్న సగటు వినియోగదారుడు అదనపు చార్జీల పేరుతో వేస్తున్న భారాన్ని తట్టుకోలేక ఆర్థికంగా చితికిపోతున్నాడు. కరెంట్ వాడని ఇళ్లపై కూడా కనికరం లేకుండా చార్జీల మోత మోగించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతు న్నాయి.విద్యుత్ వాడి వాడకపోయిన కరెంట్ మోత :-ఖాళీగా ఉన్న తన ఇంటికి ఈ స్థాయిలో బిల్లు రావడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఎఫ్‌పీ సీఏ చార్జీ కింద రూ.222, ఎఫ్‌పీపీసీఏ2 కింద రూ.357, షార్ట్‌ఫాల్ చార్జీ కింద రూ.100, ఇతర చార్జీల కింద రూ.61లను బిల్లులో చూపారని, ఈ అదనపు చార్జీలను భరించాల్సి ఉందేనని సదరు అధికారి సెలవివ్వినట్టు నిట్టూర్చారు. ఈ ఒక్క కేసే కాకుండా జిల్లాలో చాలామంది వినియోగదారులు భారీగా వచ్చిన విద్యుత్ బిల్లులను చూసి బావురుమంటున్నారు.

ప్రశాంతతను దెబ్బ తీయొద్దు : కళ్యాణ్ భరత్

విశాలాంధ్ర - చౌడేపల్లి : ప్రశాంతంగా ఉన్న పుంగనూరు నియోజకవర్గంలో కొత్తగా పుట్టుకొచ్చిన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ గొడవలు సృష్టించాదని ఆరోగ్య కేంద్రం అభివృద్ధి చైర్మన్ కళ్యాణ్ భరత్ హితవు పలికారు స్వాతంత్రం వచ్చిన తర్వాత పుంగనూరు ప్రజలు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చవిచూస్తున్నారని గుర్తు చేశారు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో మన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన తనయుడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు నియోజకవర్గంలో సాగునీరు తాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రతి చిన్న గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం ఇంటింటికి కొళాయిలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వ్యక్తిగత అవసరాలైన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దేశమే మెచ్చుకున్న వాలంటీర్ వ్యవస్థ ద్వారా అందిస్తున్నారని ఆయన అన్నారు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక రామచంద్ర యాదవ్ అనే వ్యక్తి ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న పుంగనూ రులో గొడవలు అల్లర్లు సృష్టించి అభివృద్ధి ఘాతకుడిగా చరిత్ర అని చూస్తున్నారని విమర్శించారు ఓవైపు నియోజకవర్గంలో ప్రాజెక్టును అడ్డుకుంటూ మన వైపు నీతి మాటలు చెప్పే ఆయనకు మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించే అర్హత లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు రైతుభేరి పేరుతో మరొక అల్లర్లకు జీవం పోస్తున్న రామచంద్ర యాదవ్ కు రాబోయే కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా సేవాదళ్ కార్యదర్శి ఎంపీటీసీ తొండా శ్రీరాములు కృష్ణారెడ్డి మధు చౌడేపల్లి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ జయచంద్ర పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రకు ఇది అందరి ఆట

సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్రకు ఇది అందరి ఆట కార్యక్రమం దిగ్విజయంగా జరిగే విధంగా నిర్వహించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండల పర్యటనలో భాగంగా గురువారం ఎంపీడీవో సాయి లహరి అధ్యక్షతన ఆడుదాం ఆంధ్రకు పరికరాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా ఇది అందరి ఆట రాష్ట్రస్థాయిలో యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంచుటకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించేందుకు చర్యలు ఏర్పాటుచేశారు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో, మండల, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఒక పండుగను తలపించే విధంగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం అవసరమైన క్రీడా మైదానాలను గుర్తించాలని అధికారులకు సూచించారు.ఆడుదాం ఆంధ్రలో భాగంగా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ నిర్వహించేందుకు

కార్యాచరణ ప్రణాళికలు రూపకల్ప చేయడం జరిగిందన్నారు. గ్రామీణ, ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించే విధంగా యువకులను విద్యార్థులను ఉత్తేజపరిచే విధంగా గ్రామీణ యువత ఎక్కువగా భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి, సూపర్ డెంట్ త్రివిక్రమ రావు, తహసిల్దార్ భార్గవి, ఎంఈఓ ఆవుల ముని సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, జొన్నలు గోపాల్ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంటరీ బి సి సెల్ కార్యదర్శి కెఎం రాజా, దేవదానిరెడ్డి, బాల గున్నయ్య, నడిపయ్య, సిద్దేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ, శివకుమార్, నందిని, మురళీ, మునికృష్ణ, కార్యకర్తలు అధికారులు, పాల్గొన్నారు.

అంగన్వాడి వాళ్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -నగరి : అంగన్వాడి వాళ్ల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్వాడీలకు వ్యతిరేకంగా అంగన్వాడీ సెంటర్లను బలవం తంగా తెరవడం మానుకోవాలి.అంగన్వాడిసెంటర్లో బలవంతంగా తెరిస్తే అడ్డుకుంటాము.. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్.ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు దనకోటి మునెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోదండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ ఈరోజు తమ న్యాయమైనా అంటే సమస్యలు పరిష్కారానికి జీతాలు పెంచాలని కోరి అంగన్వాడి వాళ్ళు రోటికితే అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అంగన్వాడీ వాళ్లను మహిళలు మహిళలని చూడకుండా చులకనగా బలిసి సమ్మెకు పోయి రోజ్లో కూర్చుంటున్నారని చెప్పడాన్ని తీవ్రంగా ఏఐటయుసి ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు ఏఐటియుసి, ఐఎఫ్ టీ యు యూనియన్ నాయకురాలు విజయ ధనకోటి వరలక్ష్మి మునెమ్మపంజావర్ధంకస్తూరివిజయ,శాంతిభవాని,శోభ ,శైలజ, లక్ష్మి,షీలా ,ఏఐటియూసీసీనియర్‌నాయకులువెలన్‌బాషా మురళి ఏసు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో

ప్రభుత్వం ఎల్లవేళలా ముందు ఉంటుంది

బాధితులకు పరిహారపు సొమ్ము పంపిణీలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో తహసిల్దారు షేక్ జరీనా అధ్యక్షతన బాధితులకు పరిహారపు సొమ్ము పంపిణీ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్పిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తుఫాను విపత్తు సమయంలో వరద బాధితులను అన్ని విధాల ఆదుకోవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి వరదయ్య పాలెం ఎస్సై నాగార్జున రెడ్డి,రెవిన్యూ డిటి రవిచంద్రబాబు ,ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి,సర్పంచులు మధు రాజు,రవిరెడ్డి,సచివాలయ కన్వీనర్ పయని,వైఎస్ఆర్పిపి నాయకులు రాబిన్,రాబర్ట్ పలువురు బాధితులు పాల్గొన్నారు.

జాంబవతికి నివాళులు అర్పించిన

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి : చంద్రగిరిని యోజకవర్గం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన జాంబవతి మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, నాయకులతో కలిసి జాంబవతి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే జాంబవతి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, నాని వెంట ఉన్నారు. అనంతరం మండలంలోని ముంగి లిపట్టు పంచాయితీ కొంగర వారి పల్లి బీసీ కాలనీకి చెందిన శ్రీలత మృతి చెందిన విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకున్న ఆయన బీసీ కాలని లోని శ్రీలత నివాసం వద్దకు వెళ్లి శ్రీలత పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తాగుబోతు వీరంగం

- భయ బ్రాంతులైన వాహన చోదకులు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలం లో మద్యం షాపులు ప్రధాన రోడ్డుకు ఉండటం తో అనునిత్యం తాగుబోతులు తాగిన మైకం లో రోడ్లపైకి వచ్చి నానా హంగామా సృష్టిస్తున్నారు.వచ్చిపోయే వాహనాలను ఆపి,వాటి ముందు నృత్యాలు చేస్తూ,వాటి ముందు పడుకొని వాహన చోదకులకు భంగం కలిగిస్తున్నారు.పొరపాటున ఏదైనా జరిగితే అప్పుడు అందరూ వాహన చోదకులకే తప్పు పడుతుంటారు.కావున మద్యం షాపు సెక్యూరిటీలు జాగ్రత్త వహించాలి.లేదా గ్రామం భయట మద్యం షాపులు ఏర్పాటు చేయాల్సిఉందని వాహన చోదకులు అంటున్నారు.కావున సంబందిత అధికారులు చర్యలు తీకుకోవాల్సిన అవసరం ఉంది.

అవినీతి లేని సుపరిపాలన అందిస్తాం

---- పులివర్తి సుధారెడ్డి ----

విశాలాంధ్ర - చంద్రగిరి: అక్రమాలు దోపిడీలు అవినీతి లేని పాలన అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి 2024 ఎన్నికలలో ఎమ్మెల్యేగా పులివర్తి నానిని గెలిపించాలని కోరారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం గురువారం చంద్రగిరి మండలం, చంద్రగిరి పంచాయతీ, క్లాక్ టవర్ వద్ద ఉన్న వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటి ఇంటికి ప్రచారాన్ని పులివర్తి సుధా రెడ్డి ప్రారంభించారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డికి టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. పులివర్తి నానికి జై అంటూ నినాదాలు చేశారు. సుధా రెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ఆత్మీయ పలకరింపుతో ఓటర్లు ను ఓట్లు అభ్యర్థించారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ -

భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో కరపత్రాలు పంచుతూ సమస్యలను తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ పులివర్తి సుధారెడ్డి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లేనేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ భాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు రమేష్ రెడ్డి, బాపనపట్టు అమ్ములు, సక్కూరి ధనంజయ రెడ్డి, రాజుల గారి వినోద్ రెడ్డి, రాజుల గారి అనిల్ రెడ్డి, సింగుసుధా, లంకెళ్ళ లలిత,కాపు వీధి సునీల్, నాయుడమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర–పులిచెర్ల–కల్లూరు:–పులిచెర్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ప్రభుత్వాసు పత్రిలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా రవీంద్రనాథ్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. మటన్ లోని వివిధ నాయకులు కార్యకర్తలు నూతన బాధ్యతలు చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ ని దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి డాక్టర్లు షమమా రెహమాన్, సర్పంచ్ రాణి ఎంపీడీవో రాజశేఖర్ బాబు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు నాదముని రెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతాం : బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని తెలుగుదేశం పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి హెచ్చరించారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె రాజీవ్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ఆమెకు రాజీవ్ నగర్ లో జరుగుతున్న భూ అక్రమాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం హయాంలో రాజీవ్ నగర్ లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి అనర్హులకు ఇచ్చిన పట్టాలు రద్దు చేశారన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రద్దయిన ఇళ్ల జాబితా తీసుకుని ఆక్రమణలు చేస్తున్నారన్నారు. రాజీవ్ నగర్ లో వైసీపీ వారు వందలాది ఇళ్ల స్థలాలు ఆక్రమించుకుని అమ్మకానికి పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఎవరి స్థలాలు వారికి ఇచ్చేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక శ్రీకాళహస్తిలో ప్రశాంత వాతావరణం కావాలంటే వచ్చే ఎన్నికల్లో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, యూనిట్ ఇంచార్జి రామకృష్ణ, వార్డు నాయకులు గాదిపాకుల గోపినాథ్, గురవయ్య, సురేష్, అమరావతి, శ్రీను, కృష్ణ, తులసి, ద్రాక్షాయణి ,పద్మ, వజ్రం కిషోర్, పోలూరు శ్రీనివాసులురెడ్డి, ఎంఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండారుపల్లి పంచాయతీలో బాబు షూరిటీ.. భవిష్యత్తుకి గ్యారంటీ

విశాలాంధ్ర – ఏర్పేడు : శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, తొమ్మిదవ క్లస్టర్, బండారుపల్లి పంచాయతీ బూత్ నెంబర్లు 219, 220లలో బాబు షూరిటీ – భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంను గురువారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ అనే కార్యక్రమం ద్వారా మినీ మేనిఫెస్టో లో పొందుపరిచిన మహాశక్తి పథకం ద్వారా ప్రజలకు కలిగే లబ్దిని వివరించారు. మినీ మేనిఫెస్టోలో మహిళలకు జరిగే లబ్ధిని, యువతకు యువగళం నిరుద్యోగ భృతి, రైతాంగానికి అన్నదాత పథకం, బీసీల కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర అంశాలను చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఈ సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని ప్రజలకు తెలియజేశారు. ఆనాడు చంద్రబాబునాయుడు అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్లలో ప్రజలకు అందించారని తెలియజేశారు. గ్రామం నందు పెద్ద ఎత్తున యువత మహిళలు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్ ఉత్సాహంగా చేయించుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలను, గ్రామాలను అభివృద్ధిని చేసిన ఘనత చంద్రబాబుదేనని తెలిపారు. కాబట్టి రేపు రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డితో పాటు బూత్ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్య యాదవ్, పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, పాండు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

గాంధీపురంకు చెందిన 30 కుటుంబాలు టీడీపీలో చేరిక

చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికి అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం, శ్రీనగర్ కాలనీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నాని గారికి బ్రహ్మరథం పట్టారు. ఫించన్లు, రేషన్ కార్డు, ఇళ్ల పట్టాల బాధితులు తమ సమస్యలు పులివర్తి నాని దృష్టికి తీసుకొచ్చారు. చిన్న చిన్న కారణాలతో వైసీపీ నాయకులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫించన్లు రెట్టింపు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పులివర్తి నాని గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా చెప్పుకునేందుకు తన ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటా యన్నారు. చంద్రగిరి నియోజకవర్గ సమస్యలపై తనకు సమగ్రమైన అవగాహన ఉందని, తాను గెలిస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నీతి, నిజాయితీలకు కట్టుబడి, ప్రజాసమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయడం, ప్రజలకు అండగా నిలవడం నా ముందున్న కర్తవ్యం అన్నారు. గాంధీపురంకు చెందిన 30 కుటుంబాలు టీడీపీలో చేరిన.. .. తిరుపతి రూరల్ మండలం, గాంధీపురంకు చెందిన 30 కుటుంబాలు పులివర్తి నాని సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు తెలిపారు.మురుగు నీరు రోడ్లపైకి చేరుతున్నాయని రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపిన స్పందించలేదన్నారు.ఈ ప్రభుత్వంలో గాంధీపురం ఏ చిన్న అభివృద్ధి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క గాంధీపురం మాత్రమే కాదని,ఈ సమస్య నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొందని పులివర్తి నాని అన్నారు. ఈసారి అవకాశం ఇస్తే నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ.. ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

కీచక ఉపాధ్యాయుని లైంగిక వేధింపులపై విచారణ

విశాలాంధ్ర – వరదయ్యపాలెం : వరదయ్యపాలెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన కీచక ఉపాధ్యాయుడు అంకిరెడ్డిపై గురువారం విచారణ బృందం విచారణ చేపట్టారు.ఇటీవల ఓ బాలిక పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన పై నిందిత ఉపాధ్యాయుడు అంకిరెడ్డి ని శేఖర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం నియమించిన విచారణ కమిటీలో విచారణ అధికారిగా గూడూరు ఉప విద్యాశాఖఅధికారి శివ ప్రకాష్ రెడ్డి, సంయుక్త విచారణ అధికారులుగా తడ మల్లికార్జున్ రావు సహాయ విచారణ అధికారిగా శ్రీకాళహస్తి భువనేశ్వరి లు గురువారం పాఠశాలకు చేరుకుని స్థానిక లతో ప్రధానోపాద్యాయులు ఉపాధ్యాయులు నిందితుడు అంకిరెడ్డి ని విచారించి నిజానిజాలను ఆరా తీశారు బాధిత బాలికలతో చర్చించి నివేదికను జిల్లా అధికారులకు అందిస్తామని విచారణ అధికారులు తెలిపారు.

పేకాట రాయుళ్లపై పోలీసుల మెరుపు దాడులు

విశాలాంధ్ర – గుడిపాల : ఈరోజు జరిగిన మెరుపు దాడుల్లో వెప్పలమానుచేయను సరిహద్దుల్లోని గుట్ట ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురు నిందితులు అరెస్ట్ చేశారు.వారు ఎస్సై కథనం మేరకు 1 రెడ్డప్ప, 2.మోహన్, 3.రాజ,4. తనికెవెల్, 5.శరవణ లను సమాచారం మేరకు పట్టుబడ్డారు వారి దగ్గర నుంచి పేకాట ముక్కలు మరియు నగదు సుమారు ఎనిమిది వేల మూడు వందల వరకు మరియు ఆరు సెల్ఫోన్లు లభ్యమైనది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

కాజ్ వే పనులు తక్షణం చేపట్టండి

విశాలాంధ్ర – వరదయ్యపాలెం : ఇటీవల కురిచిన భారీ వర్షాల మరియు తుపాన్ ప్రభావానికి బుచ్చినాయుడు కండ్రిగ మండలం ఎన్టీఆర్ కాలనీ సమీపంలో శ్రీకాళహస్తిబి చెన్నై రహదారి పై కుంగిన కల్వర్ట్..పంట పొలాల కాలువ పై నిర్మించిన కల్వర్ట్ ...కూలి పోవడం తో రాకపోకలు వరదయ్యపాలెం మండలం సంతవేలూరు మార్గం లో మళ్లించడం జరిగింది. తుపాన్ భారీ కి దెబ్బతిన్న రోడ్లు అధిక బరువు తో పోవడం వల్ల ఆ రోడ్డు మార్గం కూడా అక్కడక్కడ రోడ్డు చాలావరకు కుంగిపోవడం జరుగుతుంది. ఇది ఇలానే కొనసాగితే ఆ రోడ్డు మార్గం లో కల్వర్ట్ లు కూడా కుంగిపోవడం జరుగుతుంది. సంబంధిత అధికారులను స్థానిక ప్రజలు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు కాగా డిసెంబర్ 16 తరవాత మరో తుపాన్ మరియు భారీ వర్షలు కు ఆస్కారం ఉందన్న వార్త లతో ప్రజలు తీవ్ర ఆందోళన పడుతున్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం

విశాలాంధ్ర – కార్వేటినగరం: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలని మండల ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండల పరిధిలోని కత్తెరపల్లి సచివాలయంలో ఏపీకీ జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ నవీన, మండల కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాల సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అనేక సంక్షేమాలను జగనన్న అందిస్తున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లక్ష నుంచి ఆరు లక్షల వరకు లబ్ధి పొందుతున్నారని, ఇలాంటి సంక్షేమాలు మరిన్ని అందాలంటే జగనన్నే సీఎం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు చేతుల మీదుగా సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అదే విధంగా పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఆనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్న ఆదరించాలని, చంద్రబాబు మాయమాటలను నమ్మకండని లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కార్తిన్రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పురందర్, సీనియర్ నాయకుడు పద్మనాభరెడ్డి, మాజీ సర్పంచ్ రాజగోపాల్రెడ్డి, పద్మనాభశెట్టి, సింగిల్ విండో ఆధ్యక్షుడు లోకనాధరెడ్డి, కోభన్బాబు, అర్జునయ్య, ధర్మయ్య, పలువురు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి వైసిపిలో ఊపందుకున్న వలసల జోరు

వైకాపాతీర్థం పుచ్చుకున్న 140 కుటుంబాలు - టిడిపి కోటలో వైకాపా పాగా

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వలసల జోరు ఊపందుకుంది. శ్రీకాళహస్తి మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన 140 కుటుంబాలు సుమారు 400 మంది గురువారం నారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే బియ్య పు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సి సిపాయి సుబ్రహ్మణ్యం సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ,జగనన్న ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలు తీసుకువచ్చి కుల మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుండడం పట్ల ఆకర్షితులై నేడు వైకాపా పార్టీలో చేరడం జరిగిందని. అలాగే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనునిత్యం ప్రజలకు సేవ చేస్తుండడం, ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యులు లాగా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి న్యాయం చేయడం, అలాగే గత 30 సంవత్సరాలు జరగని అభివృద్ధి నేడు జరగడం తో వారికి తోడుగా నిలవడం కోసం పార్టీలో చేరినామని రానున్న ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజారిటీతో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో వసంతయ్య, బలరాం రెడ్డి, చెంగారెడ్డి, ముని కుమార్, ముని రామయ్య, మునీంద్రా, వంశీ, కుమార్,ఆదిరెడ్డి, దేవి ప్రియ, వసంతరామిరెడ్డి, రంగారావు, వినయ్, నరేష్, హేమాద్రి, ఉదయకుమార్, పరంధామ రెడ్డి, గురుస్వామి, హర్షిత, చందన, కళావతి, దేవసేన, విమల, రమ్య, సుమతి, నిర్మల, లోకేష్, చిట్టిబాబు, అల్లబక్ష్, ఉదయ్ కుమార్, శేషారెడ్డి, శైలజ, వెంకటరెడ్డి, సురేష్, వెంకటేష్, పద్మ, సిద్దయ్య, భక్తవత్సలం, షణ్ముఖ రెడ్డి, కార్తీక్,లక్ష్మీ,గంగోత్రి ,మునీశ్వరి, ముని, కృష్ణారెడ్డి, రత్నమ్మ, కృష్ణయ్య, కాదర్ భాష, ముని లక్ష్మి, రేవతి, మురుగమ్మ, నిహారిక, ఢిల్లీ ప్రసాద్, సోమయ్య, కమల, మునెమ్మ, శ్రీనివాసులు, అన్నపూర్ణ, జగన్నాథం, నరసింహులు,ప్రసాద్, చెంగారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు పవర్, రత్నం రెడ్డి, మధుసూదన రావు,సుబ్రహ్మణ్యం రెడ్డి, వడ్డతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, భరత్ రెడ్డి, బుజ్జి మేస్త్రి,కిట్టు మేస్త్రి,మోహన్ రెడ్డి, దాము, శంకరయ్య గౌడ్,రెడ్డి వారి గురవా రెడ్డి, లక్ష్మీ పతి, రంగయ్య,నాగ బుషన్, దాసు, గోపాల్,జయ కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మారుసాని లోకనాథరెడ్డి సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - కార్వేటినగరం: తపాల శాఖలో గ్రామీణ పోస్టుమాస్టర్గా లోకనాథరెడ్డి ఎనలేని సేవలు అందించారని తపాలాశాఖ పుత్తూరు డివిజన్ ఇన్స్పెక్టర్ నరసింహ ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా జరపుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తఫాల శాఖలో ఎనలేని సేవలు అందించిన లోకనాథరెడ్డిని ఉద్యోగస్తులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విధినిర్వహ ణలో చిన్న పాటి లోపం లేకుండా పోస్టల్ డిపార్టుమెంట్ శాఖకు ఆదర్శంగా నిలిచారని, అదే క్రమశిక్షణలో ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు. పదవీ విరమణ అంనంతరం కూడా ఆయన సలహాలు, సూచనలు మాకు అవసరమన్నారు. అనంతరం ఎస్పి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ శాఖకు సంబందించిన వివిధ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి ఎన్నో డిపాజిట్లు చేయించారని, ఆయన అడుగు జాడలలో సిబ్బంది సహకరించి డిపాజిట్ల సేకరణను పెంచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం సన్మాన గ్రహీత లోకనాథరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వాహణలో ఎలాంటి లోటు పాటులు లేకుండా పదవీ విరమణ చేస్తున్నానని. ఉద్యోగస్తులకు రాజకీయంగా ఎలాంటి సహాయ సహకరాలు కావాలన్నా తాను అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని అన్నారు. అనంతరం లోకనాథరెడ్డి,దేవకీ దంపతులను తపాలాశాఖ సిబ్బంది శాలువలు కప్పి గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపాలాశాఖ సిబ్బంది హరినాధరెడ్డి, మురళీ మనోహర్రెడ్డి. వాణి, కిరణ్కుమారి, మధు, రాహుల్, గణపతి. కుప్పయ్య, గిరి, బాస్కర్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొల్లు రవీంద్రాను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - పలమనేరు : చిత్తూరులో సి ఆర్ రాజన్న గారి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు మాజీ మంత్రి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు గౌరవ శ్రీ కొల్లు రవీందర్ ను పలమనేరు మేదర సంఘం అధ్యక్షులు వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గౌరవ పులి వర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి పార్టీ హేమలత,జిల్లా బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, టిడిపి.నాయకులు కార్యకర్తలు మహిళలు రాష్ట్ర టిడిపి బిసి మేదర సాధికారత సమితి సభ్యులు పూటుకోట వెంకటరమణ, చిత్తూరు పార్లమెంట్ కన్వినర్. నాయిబ్రహ్మణ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు కోసం ఆశాలు ధర్నా

విశాలాంధ్ర - చౌడేపల్లి : రాష్ట్ర స్థాయి యూనియన్ నాయకుల పిలుపు మేరకు ఆందోళన కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ఇన్సూరెన్స్,పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆందోళన ప్రారంభమైంది.ఆశా వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగ,అధ్యక్షరాలు కృష్ణవేణి, కోశాధికారి పద్మ ,సావిత్రి, వనజ, రామలక్ష్మి పాల్గొ న్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చైతన్య, ఉపాదక్షులు గంగ రాజు,మిన్నల్ జ్యోతి పాల్గొని .తమ మద్దతు తెలిపారు. గంగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాల దగ్గరవెట్టి చాకిరిని చేయించుకొంటున్నదే కనీసవేతనాలు ఇవ్వకుండా పనిభారం పెంచి అష్ట కష్టాలు పెడుతున్నదని విమర్శించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడానికి జగన్ ప్రభుత్వం నిరాకరిస్తున్నదని ఆరోపించారు. ఉద్యోగ వయోపరిమితి ని 62 సంవత్సరాలకు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

3 వ రోజు సమ్మె లో అంగన్వాడీలు..

విశాలాంధ్ర - వి. కోట: సమస్యల సాధనకై అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మిని వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటితో మూడో రోజుకు చేరుకుంది.మొదటి రోజు మంగళవారం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జాతీయ రహదారిపై ఏఐటియుసి, సిఐటియు, ఐద్వా లతో కలసి సమ్మెకు దిగారు.అనంతరం దీక్షా శిబిరాన్ని తహశీల్దార్ కార్యాలయం ఎదుట కు మార్చి గత రెండు రోజులుగా సమ్మె లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రకాల డిమాండ్ ల సాధనకై చేపట్టిన సమ్మె లో కనీస వేతనాలు రూ, 26 లుగా తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎం. సుబ్రమణ్యం, ప్రాజెక్టు ప్రెసిడెంట్ సుజాత, ప్రాజెక్టు సెక్రటరీ డి. జ్యోతి, ప్రాజెక్టు అధ్యక్షురాలు శ్యామల, కార్యదర్శి అనిత, మండల కార్యదర్శి జీవిత, తో పాటు మండలంలోని అంగన్వాడీ హెల్పర్స్, మినీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట: ఎంపీపీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు.గురువారం మండలం నుంచి ఉచిత కంటి ఆఫరేషన్కు ఎంపికైన వారిని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజలకు కంటి చూపు ఎంతో అవసరమని గుర్తించి ఉచిత కంటి పరీక్షల నిర్వహించడమే కాకుండా వారికి ఉచితంగా కంటి ఆఫరేషన్, కంటి అద్దాలు అందించే కార్యక్రమాలకు కృషి చేస్తుందన్నారు. పేదల కోసం ప్రభుత్వం ప్రారంభించి ఇంటింటా కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడు చేపట్ట లేదన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ప్రతి గ్రామంలోని ప్రతి రోజు జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించన వారిని ప్రభుత్వం చెన్నైలోని ప్రముఖ ఆస్పత్రులకు తరలించి ఎలాంటి కర్చులు లేకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వమే బరిస్తుందన్నారు. అనంతరం కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు తాగరాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. కంటి ఆఫరేషన్కు 60 మంది ఎంపికైయ్యారని, వారిలో 40 మందికి కంటి ఆఫరేషన్లు పూర్తి అయ్యిదని, మిగిలిన 20 మందిని ఇప్పుడు జానికి నటరాజన్ ఆస్పత్రికి తరలించి ఆఫరేషన్లు నిర్వహించి కంటి అద్దాలతో వారిని రెండు రోజుల తరువాత సుఖాంతంగా ఇంటికి చేర్చడం జరుగుతుందన్నారు. అనంతరం కంటి ఆపరేషన్కు ఎంపికైన వారి బస్సును ఎంపీపీ ప్రారంభించారు.ఉప సర్పంచ్ శేషాద్రి, లోకనాధనాయుడు, మణి, ధనశేఖర్ వర్మ, వైద్యాధికారులు డాక్టర్ భాగ్యలక్ష్మి. డాక్టర్ శృతీభాగ్యం, డాక్టర్ గోపినాధ్, డాక్టర్ భూవనేశ్వరి, డాక్టర్ హేమశ్రీ, ఆర్తమాలిక్ టెక్నిషన్ సుమలత, పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ చైర్మన్ రవీంద్రనాథ్ రెడ్డిని సన్మానించిన గురు స్వామి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రవీంద్రనాథ్ రెడ్డిని గురువారం కుమ్మర శాలివాన సేవా సంఘం జిల్లా బీసీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు చీమలమర్రి గురుస్వామి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేశిరెడ్డి శాంతి కుమార్ రెడ్డి, సురేష్, గంగాధర్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్.ఎం.సత్యం జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద గురువారం ఉదయం బలిజ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్ ఎం లేట్ సత్యం జన్మదిన సందర్భంగా ఆయన కుమారులు ఎస్ ఎం నవీన్, ఎస్ఎం జ్ఞాన ప్రకాష్, ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద పేద ప్రజలకు అన్నదానం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సుధాకర్, ప్రెసిడెంట్ పి జె సి బాబు, కార్యదర్శి కిరణ్, కోటి, సోమన్న, జై శంకర్, వెంకటరమణ,పుష్పాల వెంకటేశ్వర్లు, సుదర్శన్ బాలాజీ, శ్యామ్, శివకుమార్, మంజునాథ్,గణేష్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది

టిడిపి నేత మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రంలో నేడు అరాచక పాలన కొనసాగుతుందని టిడిపి నేత మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. గురువారం చిత్తూరు నగరంలో టిడిపి నేత సీఆర్ రాజన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను సైతం దుర్వినియోగం అవుతున్నట్లు అరపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని మార్పు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇటీవల తుఫాను కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయిన ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. నేడు ఈ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాని, దొరబాబు, కటారి హేమలత ,సి ఆర్ రాజన్ ,మోహన్ రాజ్, తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరస్వామి నాయుడుకు నివాళులు అర్పించి పాడె మోసిన పులివర్తి నాని

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం వెంకట్రామాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దొరస్వామి నాయుడు మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, మండల నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ దొరస్వామి నాయుడు పార్థివదేహానికి పూలమాలలు వేసి , తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పాడే మోసారు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు ప్రభుత్వం పరిపాలనా సమయంలో మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడుతో కలిసి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో నిమగ్నమయ్యారని గుర్తు చేశారు తెలుగు దేశం పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, ఈతముక్కల ఉమాపతి నాయుడు, రావిళ్ళ గిరిబాబు, కొట్టే నరసింహారెడ్డి, మండల నాయకులు జె డి జగన్,కొట్టే గిరిధర్ రెడ్డి కొట్టే ధనుంజయ రెడ్డి కొల్లంగుంట మునిరామిరెడ్డి సాయి ప్రసాద్ రెడ్డి, దుర్గసముద్రం హరిప్రసాద్ చెరుకూరి రవి, సురేంద్ర నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్ చెంగయ్య యాదవ్,చంద్రబాబు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టి 20 క్రికెట్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు జడ్పి ఉన్నత పాఠశాల మైదానం ఆవరణంలో గురువారం టి20 క్రికెట్ జట్లను ఎంపిక చేశారు.ఆసియా టి20 ఫెడరేషన్ కు అనుబంధంగా నున్న క్రీడా సంస్థ టి20 క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చిత్తూరు జిల్లా కార్యదర్శి శ్రీ అద్వైత్ అధ్యక్షతన వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీ అబ్దుల్ రహమాన్ , శ్రీ రుక్మాంగధ ఆధ్వర్యం లో 19 సంవత్సరాలు లోపు వయసు గల క్రీడా కారుల జిల్లా జట్టును 16 సంవత్సరాల లోపు వయసు గల క్రీడాకారుల జట్టును ఎంపిక చేయడం జరిగింది.వివిధ మండలాల నుండి విచ్చేసిన 300 కు పైగా క్రీడాకారులలో బౌలింగ్ లోనూ.. బ్యాటింగ్ లోనూ.. ఫీల్డింగ్ లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను చిత్తూరు జిల్లా జట్టుకు నిర్వాహకులు ఎంపిక చేయడం జరిగింది.వీరు చిత్తూరు జిల్లా కు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభ నిరూపించుకొనున్నారు. విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించే విధంగా పోటాపోటీగా టి20 క్రికెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ జిల్లా క్రీడా విభాగం అధ్యక్షులు లయన్ మహమ్మదాలి, కార్యదర్శి లయన్ వెంకటసిద్ధులు కార్యక్రమానికి హాజరై తమ సహకారం అందించారు.

స్వామి నారాయణ అంతర్జాతీయ గురుకుల పాఠశాలకు భూమి పూజ

విశాలాంధ్ర-ఏర్పేడు: దేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీస్వామి నారాయణ అంతర్జాతీయ గురుకుల విద్యాపీఠం నిర్మాణానికి ఏర్పేడు మండలం వికృతమాలలో గురువారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు భూమిపూజ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నం, తిరుపతి, పులివెందులలో అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి జగన్ కు శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ట్రస్ట్ వారు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా వికృతమాలలో ఈ పాఠశాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ట్రస్ట్ వారి అంతర్జాతీయ పాఠశాల రావడం మన పిల్లల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి జగన్ చొరవతోనే ఈ పాఠశాల ఇక్కడకు వచ్చిందన్నారు. త్వరలోనే పాఠశాల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ ప్రధాన స్వామీజీ మహంతు సాధు, దేవప్రసాద్ దాస్,సాదు శుక్ల వల్లభ దాస్, సాదు నిత్య స్వరూప దాస్, కిషోర్ రెడ్డి, కూనాటి రమణయ్య యాదవ్, లక్ష్మనేని కృష్ణ, బత్తిశెట్టి, దాము యాదవ్, మునిరత్నం నాయుడు, శేఖర్ నాయుడు, మునిశేఖర్ రెడ్డి, కేశవరెడ్డి, రామ్మూర్తి, గెరటారెడ్డి, బాలిరెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకట రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

14వ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్

(ఫోటో 32)

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని14వ సచివాలయ పరిధిలో గురువారం రోజున వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ హలీం భాషా నేతృత్వంలో జోరుగా సాగింది ఆయన సచివాలయ పరిధిలో ఉన్న వార్డు కౌన్సిలర్ తో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నేరుగా అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఒకటవ వార్డు కౌన్సిలర్ జె ఎన్ సి నరసింహులు మాట్లాడుతూ చైర్మన్ హలీం భాషా ఆధ్వర్యంలో 14వ సచివాలయ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ కావడం జరిగిందని ప్రజలు ఏ సమస్య చెప్పిన అప్పటికప్పుడు నిధులు కేటాయించి పరిష్కారం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి అమ్ము తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న సీఎం

పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు పాలడుగు రెడ్డప్ప నాయుడు

విశాలాంధ్ర - పుంగనూరు: నిరుద్యోగ యువతకు అనేక హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.నేటికీ నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా యువతకు మోసం చేస్తున్నారు.అధికారంలోకి వచ్చిన ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నేటికీ దాని ఊసే లేదు.ఇంతవరకు ఒక డీఎస్సీ నోటిఫికేషన్ గాని ఒక్క పోలీసు రిక్రూట్మెంట్ గాని జరపలేదు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న రెండు లక్షల 70 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి నేడు దాని జాడే లేదు.రాష్ట్రానికి యువత కోసం ఏ ఒక్క ఇండస్ట్రీ గాని ఏ ఒక్క ఫ్యాక్టరీ కానీ తీసుకువచ్చిన దాఖలాలు లేవు.ఉన్న ఇండస్ట్రియల్ కూడా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయే పరిస్థితి.నిరుద్యోగ యువతకు ప్రతినెల 3 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఆ హామీని గాలికి వదిలేశారు.రాష్ట్రంలో యువత పక్క రాష్ట్రాలకు వెళ్లి చాలీ చాలని జీతాలతో పని చేయాల్సి వస్తుంది...దీనిని తెలుగు యువత ఖండిస్తూ.. రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేసింది.

ఇది పోలీస్ స్టేషనా పెద్దిరెడ్డి సొంత జాగీరా..?

మహిళలను అరెస్టు చేసి, అర్ధరాత్రి నిర్బంధిస్తారా..?
మీ ఆటలు ఇంకా మూడు నెలలే..
బీసీవైపార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆగ్రహం!
రామచంద్ర యాదవ్ పై మరో రెండు తప్పుడు కేసులు నమోదు!

విశాలాంధ్ర - పుంగనూరు: వంద లాదిగా రౌడీ మూకలు.. వారికి సహకరిస్తూ పోలీసులు.. పెద్దిరెడ్డి గుండాలు రెచ్చిపోయారు.. సామాన్యులపై దాడి చేశారు, మహిళలు, రైతులు అని చూడకుండా.. బీసీ యువజన పార్టీ. కార్యకర్తలపై మూకుమ్మడిగా దాడి చేశారు.. అనంతరం బాధితులనే పోలీసులు స్టేషన్ కి తీసుకెళ్లి నిర్బంధించారు.. పుంగనూరు నియోజకవర్గంలోని సోమలలో బుధవారం రాత్రి జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది.. ఈ ఘటన నేపథ్యంలో పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పూర్తిగా బాధితుల పక్షాన నిలిచి, అర్ధరాత్రి వరకు పోలీసు స్టేషన్ లో వుండి, పోలీసులతో పోరాడి, బాధితులను విడిపించడంతో కాస్త ఉపశమనం లభించింది.. ఈ ఘటన పూర్తి వివరాలు పరిశీలిస్తేబీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఈ నెల 15న రైతు భేరీ సభ నిర్వహించాలని తలపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు బుధవారం పుంగనూరు నియోజకవర్గంలోని పెద్ద ఉప్పరపల్లికి వెళ్లి రైతు భేరీ కరపత్రాలను పంపిణీ చేస్తుండగా, మంత్రికి వ్యతిరేకంగా కరపత్రాలు ఎందుకు పంచుతున్నారంటూ వైసీపీ కార్యకర్తలు బీసీవై పార్టీ శ్రేణులను అడ్డుకున్నారు. ఇరువర్గాల కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. రామచంద్ర యాదవ్ వర్గీయులను సోమల పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిపైనే కేసులు నమోదు చేశారు. రాత్రి 9 గంటల నుండి అర్ధరాత్రి వరకు మహిళలు, రైతులు సహా బీసీ యువజన పార్టీ కార్యకర్తలను పోలీసు స్టేషన్ లోనే నిర్బంధించారు.. కేసు లేదు, లేదు, సమాచారం లేకుండా నిబంధనలు విరుద్ధంగా పోలీసులు పెద్దిరెడ్డి సొంత మనుషులుగా వ్యవహరించారు.. అర్ధరాత్రి కదిలి, బాధితుల పక్షాన నిలిచిన అధినేత..రాత్రి సమయంలో బీసీవై పార్టీకి చెందిన 21 మంది మహిళలను పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. ఈ ఘర్షణకు కారణమైన వైసీపీ శ్రేణులను పోలీసులు పంపించి వేశారు. విషయం తెలుసుకున్న పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ తన అనుచరులతో కలిసి రాత్రి 11 గంటల వేళ పోలీస్ స్టేషన్ కు చేరుకుని పోలీస్ అధికారులను నిలదీశారు. మహిళలను అర్ధరాత్రి వరకూ పోలీస్ స్టేషన్ లో ఉంచుకున్న చరిత్ర సోమల పోలీస్ స్టేషన్ కు దక్కుతుందన్నారు. పోలీస్ స్టేషన్ కు రౌడీయిజం చేయడానికి రాలేదు. తమ పార్టీ కార్యకర్తలతో మాట్లాడించేందుకు అవకాశం ఇవ్వాలని రామచంద్ర యాదవ్ కోరారు. "ఇక్కడ ఏమి జరుగుతుందో.. మీ వెనుక ఎవరు ఉన్నారో .. ఎవరినీ వదిలిపెట్టను అంటూ హెచ్చరించారు రామచంద్ర యాదవ్. శాంతి భద్రతల సమస్య ఎవరి వల్ల ఎదురైంది..? ఎవరిపైన కేసులు నమోదు చేశారు" అని నిలదీశారు. ఆడ వాళ్ల మీద కేసు లు నమోదు చేయడం కాదు తనపైన కేసులు పెట్టాలని పోలీసులకు సవాల్ విసిరారు. ఈ సందర్భంలో పోలీసుల అధికారులు, రామచంద్ర యాదవ్ కు మధ్య తీవ్ర మాటల యుద్ధం జరిగింది. చివరకు పోలీసుల నిర్బంధంలో ఉన్న బీసీవై పార్టీ మహిళలను పోలీసులు వదిలిపెట్టారు. పోలీస్ స్టేషన్ నుండి తమ వర్గీయులను విడిపించిన తర్వాత రామచంద్ర యాదవ్ వెనుతిరిగారు. గత ఏడాది డిసెంబర్ లోనూ రామచంద్ర యాదవ్ రైతు భేరీ నిర్వహణకు ప్రయత్నించారు. నాడు హైకోర్టు అనుమతి ఇచ్చినా స్థలం చూప లేదన్న కారణంగా పోలీసులు అనుమతి తిరస్కరించారు. ఆయన ను ఇంటి నుండి కదలనివ్వకుండా లారీలు అడ్డుపెట్టి నిలువరించారు. అదే రోజు రాత్రి వైసీపీ కార్యకర్తలు రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేసి విధ్వంసం సృష్టించారు. అయినా పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర విమర్శలకు దారి తీసింది. తాజాగా మరో సారి రైతు భేరీకి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. సోమల ఎస్ఐ వెంకట నర్సింహులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని రామచంద్ర యాదవ్ ఆరోపించారు. ఎస్ఐయే స్వయంగా వైసీపీ వాళ్లకు ఫోన్ చేసి పిలిపించి గొడవకు కారణమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని పిరికిపంద రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. పెద్దిరెడ్డి ఆటలు ఇంకా మూడు నెలలు మాత్రమే సాగుతాయని హెచ్చరించారు రామచంద్ర యాదవ్. ఇంత వ్యవహారం జరిగిన తర్వాత పోలీసులు తమ స్వామి భక్తి, ఏకపక్ష ధోరణి వీడలేదు.. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయకుండా, బాధితులపైనే కేసులు నమోదు చేశారు.. అధినేత రామచంద్ర యాదవ్ గారిపైనా, అనుచరులు, బాధితులపై రెండు కేసులు నమోదు చేయడం గమనార్హం.

అంగన్వాడి వర్కర్ల నిరసనకు టిడిపి జనసేన మద్దతు

విశాలాంధ్ర - పుంగనూరు:మండల పరిధిలోని రాంపల్లి లో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్లు తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలో గురువారం రోజున టిడిపి జనసేన ఉమ్మడి నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లైన కనీస వేతనం 26,000 ఇవ్వాలని న్యాయమైన సరుకులు అందివ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డిమాండ్ చేస్తున్నామన్నారు మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్గా మార్చాలని ఎన్నికల సమయంలో తెలంగాణ కంటే ఆంధ్రాలో పనిచేసే అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు టిడిపి జనసేన ఉమ్మడి పోరాటం చేయడం జరుగుతుందన్నారు రాబోయే తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో అంగన్వాడి వర్కర్లకు అండగా నిలబడి వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ టిడిపి మండల అధ్యక్షులు మాధవరెడ్డి నాయకులు కుమార్ సీవీ రెడ్డి కృష్ణా నాయక్ ప్రసాద్ స్వామి సుబ్బు స్వామి మోహన్ నాయుడు జనసేన సమన్వయ కమిటీ ఇన్చార్జ్ చిన్న రాయల్ జనసేన జిల్లా కార్యదర్శి పగడాల రమణ అధ్యక్షుడు నరేష్ రాయల్ రూరల్ అధ్యక్షుడు విరుపాక్షి చైతన్య రాయల్ మొదలగు తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్రాంత పశువైద్యులు రసూల్‌కు నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో విశ్రాంత పశు వైద్యులు ఎస్. నాయబ్ రసూల్ గురువారం మృతి చెందడంతో టీడీపీ మహిళా నేత బొజ్జల రిషితారెడ్డి నివాళులు అర్పించారు. రసూల్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపారు. రసూల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షాకీర్ అలీ, వార్డు ఇన్చార్జిలు ఖాదర్ బాషా, అస్మత్, తిరుపతి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ జిలాని భాషా , పట్టణ మైనార్టీ ప్రెసిడెంట్ షఫీ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కింద 20 లక్షలు ఆర్థిక సాయం



విశాలాంధ్ర -చిత్తూరు: ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు పొందే వారికి అయ్యే ఖర్చులు 25 లక్షల వరకు భరించడం జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మూడు రోజులకు చిత్తూరు జిల్లాకు చెందిన ఒక మహిళకు ఆరోగ్యశ్రీ కింద 20 లక్షల రూపాయల సహాయం అందించగా నేడు జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ చేతుల మీదుగా ఆ చెక్కును బాధితురాలు కుటుంబ సభ్యులకు అందించారు.లివర్ సమస్యతో బాధపడుతున్న బంగారుపాలెం మండలం తగ్గువారి పల్లికి చెందిన మణెమ్మ అనే మహిళ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల జూలై నెల 4వ తేదీన చిత్తూరు పర్యటన సందర్భంగా చిత్తూరు సమీపంలోని సిఎంసి ఆసుపత్రిలో ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యను చెప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ షన్మోహన్ అప్పటి జిల్లాఆరోగ్యశ్రీ అధికారి అయిన రాజశేఖర్ రెడ్డి లకు వారి చికిత్సకు అయ్యే ఖర్చులకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపమని చెప్పడం జరిగింది. ఆ తర్వాత మణెమ్మ ను చెన్నైలోని మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిలో చేర్పించి డాక్టర్ బాలకృష్ణ నేతృత్వంలో ఆగస్టు 27న సర్జరీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు లంగ్స్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయడం జరిగింది. అనంతరం నెలన్నర రోజులు పాటు చికిత్స పొందిన మణెమ్మను డిశ్చార్జ్ చేయడం జరిగింది. ప్రస్తుతం గ్రామంలోని ఉంటున్న మణెమ్మ సంపూర్ణ ఆరోగ్యంగా తన పనులను తాను చేసుకుంటూ ఉంటోంది. ఆరోగ్యశ్రీ అధికారులు ముఖ్యమంత్రి చెప్పిన మాట మేరకు సర్జరీ అంచనాలకు సంబంధించిన బిల్లులను పంపడం జరిగింది. ఆ తర్వాత పూర్తి బిల్లులను పంపడంతో ముఖ్యమంత్రి కార్యాలయం పరిశీలించి 20 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేశారు. ఆ విధంగా వచ్చిన చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా బాధితురాలు భర్త సుబ్రహ్మణ్యం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.

----- పంట నష్టం నుండి -----

రైతులను ఆదుకోండి

ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయండి

విశాలాంధ్ర - పలమనేరు : క్షేత్ర స్థాయిలో రైతుల నుండి అందిన అభ్యర్థ సలను ఉన్నతాధికారులకు నివేదిక పంపి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం (ఐఎంసిటి) సభ్యులు కృష్ణ గోదావరి బేసిన్ అర్గనై జేషన్ సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ పి.దేవేంద్ర రావు తెలిపారు .గురు వారం జిల్లాలోని పలమనేరు మండలంలోని గుండ్లపల్లి శ్రీరంగరాజ పురం గ్రామాలలో వేరుశెనగ పంట పొలాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీని వాసులుతో కలసి ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసిటి) పర్యటిం చారు.ఈ పర్యటనలో కేంద్ర బృంద సభ్యులు ఎస్ టి ఏ రీజనల్ ఫాడర్ స్టేషన్ హైదరాబాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ, డైరీయింగ్ అంజు బసెరా,ఎం ఎన్ సి ఎఫ్ సి అసిస్టెంట్ డైరెక్టర్ డా.ప్రదీప్ కుమార్, ఈ సంద ర్భంగా జేసి మాట్లాడుతూ... జిల్లాలో పలమనేరు,రామకుప్పం, గంగవరం ,రొంపిచర్ల మండలాలను కేంద్ర ప్రభుత్వం కరువు మండలాలుగా గుర్తించిం దని,కరువు మండలాలలో రైతులు పడుతున్న ఇబ్బందులను అంచనా వేయ డానికి కేంద్ర బృందం జిల్లాకు రావడం జరిగిందన్నారు. పలమనేరు, రామకు ప్పం మండలాలలో నీటి లభ్యత తక్కువగా ఉందని ఈ పరిస్థితులకు అనుగు ణంగా రైతులు పంటలు పండిస్తున్నారని వర్షాభావ పరిస్థితులు అకాల వర్షాల కారణంగా రైతులు పంట నష్టపోవడం జరుగుతున్నదని శాశ్వత నీటి వసతి లేదని కేంద్ర బృందానికి జేసి వివరిం చారు. జిల్లాలో కరీఫ్ 2023 కు 51.266 హెక్టార్ల వేరు శనగ పంట లక్ష్యం కాగా వర్షా భావ పరిస్థితుల కారణంగా 15,038 హెక్టార్లు పంట మాత్రమే సాగు చేయడమైనదని తెలి పారు. పలమనేరు మండలం గుండ్లపల్లిలో గల వేరుశెనగ పంట పొలంలో రైతులతో కరువు బృందం ముఖాముఖి నిర్వహించారు. రైతులు కరువు బృందా నికి వివరిస్తూ... కరువు కోరల్లో చిక్కున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ముక్తకం ఠంతో అర్థించారు. ఒక ఎకరా వేరుశెనగ పంటకు దాదాపు రూ.30, వేలు నుండి రూ.35,వేలు ఖర్చు అవుతున్నదని పెట్టుబడుల కోసం అప్పులు చేస్తున్నామని ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. వర్షపు నీరు భూమిలోకి ఇంకోపోపడంతో చెరువులలో నీటి లభ్యత లేదని స్వంత ట్రాక్టర్లు లేవని నాణ్యమైన విత్తనాలు లభించడం లేదని పశు సంపద పై ఆధారపడి జీవిస్తున్న రైతులకు మేలు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఉపాధి పని దినాలను పెంచాలని కోరారు. ఏనుగుల దాడి వలన పంట నష్టపోతున్నామని సోలార్ లైట్‌లు అమర్చి ఏనుగుల బారి నుండి పంటను రక్షించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రైతులు కేంద్ర బృందం ముందు విన్నవించారు.ఐఎంసిటి సభ్యులు కృష్ణ గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ పి. దేవేంద్ర రావు మాట్లాడుతూ... కరువు మండలాలలో నీటి లభ్యత తక్కువ ఉన్నదని డ్రిప్ ఇరిగేషన్ మైక్రో ఇరిగేషన్ ద్వారా పంట పండిస్తున్నారని ఈ సంవత్సరం కరువు బారినపడి రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. వేరు శెనగ పంట కొరకు రైతులు ఎక్కువ పెట్టుబడులు పెట్టడం పంటకు సరియైన గిట్టుబాటు ధర లేవని రైతులు తెలిపారన్నారు. ఉపాధి పనులను వ్యవసాయా నికి అనుసంధానం చేయాలని ఉపాధి పని దినాలను 100 నుండి 150 రోజులు పెంచాలని రైతులు బృందానికి నివేదించారన్నారు.ఈ విషయాలను క్రోడీకరించి సంక్షిప్త గా నివేదికను ప్రభుత్వానికి సమర్పించి రానున్న ఎండా కాలంలో కరువు నుండి రైతాంగాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం శ్రీరంగరాజపురంలో నష్టపోయిన వేరుశనగ పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ పర్యటనలో డ్వామా పిడి గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళీ కృష్ణ, జిల్లా ఉద్యాన శాఖఅధికారి మురళీధర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ప్రభాకర్, జిల్లా పట్టుపరిశ్రమ అధికారి శోభారాణి, పలమనేరు ఆర్డిఓ మనోజ్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రస న్న, జిల్లా భూగర్భ జలవనరుల శాఖాధికారి గోవర్ధన్ రెడ్డి, పలమనేరు తాసి ల్దార్ కుప్పుస్వామి ఏడిఏఅన్నపూర్ణదేవి,ఏవోసంధ్యా, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం :ఎమ్మెల్యే

- అభివృద్ధి పనులకు బడ్జెట్ ఆమోదం : మేయర్
- ప్రజాభివృద్ధికి కౌన్సిల్ కృషి : డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ యొక్క బడ్జెట్ ఆమోదానికి, చేయాల్సిన తిరుపతి అభివృద్ధి పనులు కోసం గురువారం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ సాధారణ కౌన్సిల్ సమావేశం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన జరగగా, కౌన్సిల్ ప్రత్యేక ఆహ్వాని తులు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, ఎమ్మెల్సి సిపాయి సుబ్రమణ్యం, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారా యణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొనగా కమిషనర్ హరిత అజెండాను ప్రవేశపెట్టి చర్చించడం జరిగింది. కౌన్సిల్ ప్రత్యేక ఆహ్వానితులు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడు తూ తిరుపతి నగరంలోని రహదారులకు శ్రీవారికి సేవలందించిన మహానుభావుల పేర్లను పెడుతూ కౌన్సిల్ ఆమోదిం చడం అభినందనీయ మన్నారు. తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దామని భూమన పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాభివృద్ధికి కౌన్సిల్ మొత్తం కృషి చేస్తు న్నదని, తిరుపతిని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధి.కారులు, కౌన్సిల్ సహకా రంతో ముందుకు వెలుతున్నామన్నారు. ఎమ్మెల్సి సిపాయి సుబ్రమ ణ్యం మాట్లాడుతూ తిరుపతిలో అభివృద్ధి భాగా జరుగుతూ నూతన రహదారుల విస్తరణతో దేశంలోనే ఆద ర్శంగా తిరుపతి నిలుస్తు న్నదన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మే యర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత కౌన్సిల్ తీర్మానాలను వివరిస్తూ 2024-25 వార్షిక ఏడాదికి సంబంధించి 346.46 కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌ను, అదేవిధంగా 2023-24 వార్షిక ఏడాదికి సవరించిన బడ్జెట్‌ను ఆమోదించడం జరిగిందన్నారు. తిరుపతి నగర పాలక సంస్థ సందుగల గార్బేజ్ కలెక్షన్ వాహనములకు రూట్ ఆప్టి మైజేషన్ సర్వీస్ చేయుటకు గాను మెజర్స్ రూట్ బ్లా వారికి 59 లక్షలు కేటాయిస్తూ ఆమోదం తెలపడం జరిగిందన్నారు. తెలుగు గంగ పంప్ హౌస్ లలో అత్యవసరమగు మెటీరియల్స్ కొత్త మోటర్లు, పంప్‌లు, సాఫ్ట్ స్టార్టర్ ల రిపేర్లు, కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను, అల్యూమినియం కేబుల్స్ కొనుగోలు చేయుటకు 1 కోటి, 99 లక్షలు కేటాయింపు, 1557 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందికి 2024-25 సంవత్సరానికి ఆఫ్కాస్ ద్వారా 34,60,17,696 చెల్లించుటకు పరిపాలన మంజురుకు కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగిందన్నారు. వీధి కుక్కలను పట్టి శస్త్ర చికిత్సలు చేసి, కుక్కలకు యాంటీ రాబీస్ వ్యాక్సిన్ వేయుటకు ఒకొక్క కుక్కకు 1200 రూపాయాలు చొప్పున అనిమల్ కేర్ ల్యాండ్ వారికి మరో ఆరు నెలలు ఇచ్చేలా ఆమోదం తెలపడం జరిగిందన్నారు. మరికొన్ని పరిపాలనా, నగరాభివృద్ధికి చేయాల్సిన పనులకు బడ్జెట్ కేటాయిస్తూ తీర్మానాలు చేయడం జరిగిం దన్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర -కోట: ఈనెల నాలుగో తేదీ నుండి 7వ తేదీ వరకు సంభవించిన మిచౌంగ్ తుఫానుప్రభావిత ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేం దుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మీనా హుడా,రోడ్డు, రవాణా రహ దారుల మంత్రిత్వశాఖ సూపరిటెండింగ్ ఇంజనీర్ రాకేష్ కుమార్ లతో కూడిన అధికారుల కేంద్ర బృందం గురువారం గూడూరు నియోజకవర్గంలో పర్యటించారు.గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు అధికా రులకు నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని వివరించారు,ముందుగా నియోజకవర్గానికి చేరుకున్న కేంద్ర బృందానికి స్థానిక శాసనసభ్యులు వరప్రసాద్,జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ పెంచల కిషోర్,గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ స్వాగతం పలికారు.కోట మం డలం విద్యానగర్ గ్రామంలోని దెబ్బతిన్న 133 కెవి సబ్ స్టేషన్,విద్యుత్ స్తంభాలు,భవనాలు పరిశీలించారు.అలాగే ఊనుగుంటపాలెం,రుద్రవరం రహదారి లో దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లు కేంద్ర బృందం పరిశీలించి స్థానికులతో చర్చించారు.కేంద్ర బృందం పర్యటనలో జిల్లావ్యవసాయశాఖ అధికారి ప్రసాదరావు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, అర్డబ్ల్యూఎస్‌విజయ్‌కుమార్,పంచాయతీరాజ్‌ఇంజనీర్‌శంకర్‌నారాయణ,ట్రాన్స్కోఎస్.ఇ.కృషా రెడ్డి,జిల్లాఉద్యాన శాఖఅధికారి దశరథరామిరెడ్డి, వివిధశాఖల అధికారులు ఉన్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ప్రధాన రహదా రులతో పాటు వరదయ్య పాలెం మండలంలోని రోడ్లు గోతులమయంగా మారాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు నానాపాట్లు పడుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నరకానికి నకళ్లుగా మారిన రోడ్లపై రాకపో కలు సాగిం చాలంటే భయంగా ఉంటుం దని వాపోతున్నారు. పలు చోట్ల గోతుల్లో నీరు నిల్వ ఉండిపో వడంతో వాహన దారులు ఏ మాత్రం ఏమరు పాటుగా ఉన్నా ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. వరద య్యపాలెం మండలంలో వారం రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో వరదయ్యపాలెం మండలం పరిధిలోని గ్రామాల రోడ్లు గుంతలమయంగా తయారయ్యాయి. వరదయ్యపాలెం మండల పరిధిలోని సి.ఎన్.ఎల్ పల్లి అబురు .సంతవేలూరు కంచరపాలెం పాండూరు కడూరు రాచకండ్రిగ కివెళ్లే మార్గంలో కోతకు గురైన బీటీ రోడ్డుతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో వాహన రాకపో కలకు అంతరాయం ఏర్పడింది. కోతకు గురైన రోడ్లకు మరమ్మతులు చేయవలసిందిగా అధికారు లును. వాహనదారులు కోరుతున్నారు రాత్రిపూట ఆయా మార్గాల్లో బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నామని పలువురు పేర్కొన్నారు.

------ శ్రీవాణి ట్రస్టు ద్వారా ------

3,615 ఆలయాల నిర్మాణం

- సామాజిక తనిఖీ నిర్వహణ
- వెనుకబడిన ప్రాంతాల భక్తుల సంతోషం
- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి) ద్వారా 3,615 ఆలయాల నిర్మాణం, పలు ఆల యాల జీర్ణోద్ధరణ చేపట్టామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గురువారం ఆలయాల నిర్మాణంపై ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు ద్వారా ఇప్పటివరకు 1500 ఆలయాల నిర్మాణం పూర్తయిందని, మిగి లిన ఆలయాల నిర్మాణాన్ని వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని అధికారులను కోరారు. రాష్ట్ర దేవాదా య శాఖ 1973 ఆలయాలను నిర్మించిందన్నారు. సమరసత సేవ ఫౌండేషన్ 320 ఆలయాల నిర్మా ణం చేపట్టి 307 ఆలయాలను పూర్తి చేసిందని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజలు కమిటీలుగా ఏర్పడి దరఖాస్తు చేసుకుంటే ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నా మని తెలిపారు. వీటితోపాటు పలు నగరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాలు నిర్మించామని తెలియజేశారు. సమరసత సేవ ఫౌండేషన్‌కు మరికొన్ని ఆలయాల నిర్మాణ బాధ్యతలు అప్పగించేందుకు యోచిస్తున్నా మన్నారు. సమరసత సేవ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ శ్రీవిష్ణు మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు నిధులతో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు, కొండ ప్రాంతాలు, సము ద్రతీర ప్రాంతాల్లో నిర్మించిన ఆల యాల్లో మూడు చార్టెడ్ అకౌంటెంట్ సంస్థల ద్వారా సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్) చేశారని చెప్పారు. ఇందులో భాగంగా ఆల యాల నిర్వహణ చక్కగా జరుగుతోందని, భక్తులు ఎంతో సంతో షంగా ఆల యాలను దర్శించుకుం టున్నారని, గ్రామాల్లో విభేదాలను పక్కనపెట్టి ప్రజలు కలిసిమెలసి ఉం టున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైందని, ఇది ఎంతో సంతోషకరమని చెప్పారు. నూతన ఆలయాలు, జీర్ణోద్ధరణ చేపట్టిన ఆలయాల్లో ఆయా ప్రాంతాల్లో అదే వర్గానికి చెందిన వారిని అర్చకులుగా నియమించారని వెల్లడించారు. ఈ ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం శ్రీవాణి ట్రస్టు నుండి ప్రతి నెలా రూ.5 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్టు చెప్పారు. ఈ సమీక్షలో సమరసత సేవ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి త్రినాథ్, జెఈవోలు సదా భార్గవి, వీరబ్ర హ్మం, ఎఫ్ఏసిఏవో బాలాజి, సివిఎస్వో శేషశైలేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.